


జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
గురువారం | 14 | మే | 2026 ◆ పేజీలు : 4


## అక్రమ పశు రవాణాపై సమాచారం అందించాలి

- బోనకల్ ఎస్సై పోదిలి వెంకన్న
- సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు చేసిన పోలీసులు



**బోనకల్, మే 13(ప్రజా జ్యోతి):** అక్రమ పశు రవాణా చేస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని బోనకల్ ఎస్సై పోదిలి వెంకన్న అన్నారు.రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయ

మిగతా 2 లో...




# ప్రతి దరఖాస్తు జవాబుదారీతనంతో మూడు నెలల్లో పరిష్కారానికి చర్యలు

- జూన్ 2 నుంచి రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రారంభం
- పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి ఎలాంటి లీకులు లేకుండా 70 వేల ఉద్యోగాలు భర్తీ
- ధరణి, సాదా బైనామా సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరిస్తాం
- కూసుమంచి మండలం జీళ్లచెరువులో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి

### రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని, ప్రతి దరఖాస్తు జవాబుదారీ తనంతో మూడు నెలల్లోగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం కూసుమంచి మండలం జీళ్లచెరువులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే అధికారులను ప్రజల వద్దకు పంపించి సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కార చర్యలు చేపట్టామని తెలిపారు.ప్రభుత్వం ఏర్పడి

మిగతా 2 లో...



## నాణ్యమైన ధాన్యం సత్వరమే కొనుగోలు చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి

- సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలి
- ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి
- పాలేరు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** కొనుగోలు కేంద్రానికి వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.పాలేరు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం

మిగతా 2 లో...

## పాఠశాలల బలోపేతంలో సర్పంచుల పాత్ర కీలకం

- ప్రతి పేదవాడికి నాణ్యమైన విద్య అందాలనేదే ప్రభుత్వ లక్ష్యం
- విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించడంపై కృషి చేయాలి
- విద్యార్థుల భవిష్యత్తు పై సమిష్టిగా కృషి చేయాలి
- మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య



**బోనకల్, మే 13(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో సర్పంచుల పాత్ర కీలకంగా ఉండాలని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య కోరారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల నందు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య

మిగతా 2 లో...

## ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో వివిధ విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. డి.రామారావు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.డి.రామారావు ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లో ఆకస్మికంగా పలు విభాగాలను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్, పి.పి. యూనిట్,హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కేంద్రం,కీమోథెరపీ కేంద్రం,యు.ఐ.పి.సెంటర్ లను పరిశీలించారు.తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ను సందర్శించిన డి.ఎం.హెచ్.ఓ. ల్యాబ్ సేవలు,పరీక్షల నిర్వహణ, రిపోర్టుల జారీ విధానం మరియు



రోగులకు అందుతున్న రోగ నిర్ధారణ సేవలు ను పరిశీలించారు. పరీక్షల ఫలితాలు వేగంగా అందించడంతో పాటు, ల్యాబ్ లో పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా

మిగతా 2 లో...

## అక్రమ పశు రవాణాపై సమాచారం అందించాలి

(మొదటి పేజీ తరువాయి...)

సంఘటనలు జరగకుండా బుధవారం సరిహద్దుల్లో పాలడుగు క్రాస్ రోడ్డు చెక్ పోస్టులో తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా అక్రమ పశు రవాణాకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా తక్షణమే పోలీసులకు తెలియజేయాలి తప్ప, ఏ పరిస్థితుల్లోనూ నిందితులపై ప్రత్యక్ష దాడులకు పాల్పడి చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని ఎస్సై పోదిలి వెంకన్న స్పష్టం చేశారు.

## ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో వివిధ విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. డి.రామారావు



(మొదటి పేజీ తరువాయి...)
పాటించాలని సిబ్బందికి సూచించారు .పి.పి. యూనిట్ ను తనిఖీ చేసిన సందర్భంగా గర్భిణీలు బాలింతలకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. తల్లి మరియు శిశు ఆరోగ్య పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా సేవలు అందించాలని, అవసరమైన మందులు మరియు సదుపాయాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హెచ్.పి.వి. టీకా కేంద్రం ను సందర్శించిన డి.ఎం.హెచ్.ఓ బాలికలకు హెచ్.పి.వి.వ్యాక్సినేషన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. గర్భాశయ క్యాన్సర్ నివారణలో హెచ్.పి.వి. వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ, అర్హులైన ప్రతి బాలికకు వ్యాక్సినేషన్ పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.కీమోథెరపీ కేంద్రం లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యం చెప్పారు.వైద్యుల సూచనలు క్రమం తప్పకుండా పాటించాలని రోగులకు సూచించారు. అలాగే యు.ఐ.పి. కేంద్రంను పరిశీలించి చిన్నారులకు అందిస్తున్న టీకా కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు.ప్రజలకు నాణ్యమైన మరియు వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు అన్ని విభాగాల్లో సమన్వయంతో పనిచేయాలని అధికారులు మరియు సిబ్బందికి డి.ఎం.హెచ్.ఓ.గారు సూచించారు.

## ప్రతి దరఖాస్తు జవాబుదారీతనంతో మూడు నెలల్లో పరిష్కారానికి చర్యలు





(మొదటి పేజీ తరువాయి...)
రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు 10 క్లస్టర్ల కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తుపై అధికారులకు పూర్తి జవాబుదారీతనంతో పనిచేయాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తామని, మరికొన్ని సమస్యలకు కొంత సమయం పట్టవచ్చని తెలిపారు.అయితే ప్రతి అర్హత గల దరఖాస్తును నిబంధనల ప్రకారం మూడు నెలల్లోగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటా మని అన్నారు.ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.రైతులను ఆదుకునేందుకు 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, రైతు భరోసాను ఎకరాకు 12 వేల వరకు పెంచామని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ, సన్న వడ్లకు ఎంఎస్ పీతో పాటు క్వింటాల్ కు 500 బోనస్ కూడా అందిస్తున్నామని చెప్పారు.గత పదేళ్లలో పేదలకు ఇళ్లు ఇవ్వలేదని, అయితే తమ ప్రభుత్వం తొలి దశలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేస్తున్నామని చెప్పారు. జూన్ 2 నుంచి రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రారంభమవుతుందని, అనంతరం మూడవ, నాల్గవ విడతల ఇళ్లను కూడా మంజూరు చేస్తామని వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందిస్తామని స్పష్టం చేశారు.ప్రజాదర్బార్ కార్యక్రమాల్లో ఎక్కువగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని, గత ప్రభుత్వం ఇళ్లు నిర్మించకపోవడమే దీనికి కారణమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిధులను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తుండటంతో ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు.ధరణి సమస్యలన్నింటినీ భూ భారతి ద్వారా పరిష్కరిస్తామని, సాదా బైనామా దరఖాస్తులను కూడా ప్రభుత్వం అర్హత ప్రకారం పరిష్కరిస్తుందని మంత్రి తెలిపారు. రాబోయే నెల రోజులలో పెండింగ్ లో ఉన్న సాదా బైనామా భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామని వెల్లడించారు.నిరుద్యోగ యువతకు 70 వేల ఉద్యోగాలు కల్పించామని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి, ఎలాంటి లీకులు లేకుండా ప్రతిభావంతులైన అభ్యర్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.డబుల్ ఇంజన్ సర్కారు రాష్ట్రాల్లో జరిగిన నీట్ పరీక్ష పేపర్ లీక్ కారణంగా దేశ వ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, తెలంగాణలో సుమారు 70 వేల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్ కు కారణమైన వారిపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వ హయాంలో గ్రూప్ పరీక్షల పేపర్ లీకులు, ఇంటర్ మూల్యాంకన లోపాల కారణంగా అనేక మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి, ఎలాంటి లీకులు లేకుండా ప్రతిభావంతులైన అభ్యర్థులకు న్యాయం జరిగేలా చేసి 70 వేల ఉద్యోగాలు కల్పించామని మంత్రి పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు.ప్రతి దరఖాస్తు సమస్యల పరిష్కారానికి నిరంతర ఫాలోఅప్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు కూడా సహకరించి తమ సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని కోరారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై ఆనందం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరై తమ కుటుంబానికి సొంతింటి కల నెరవేరిందని లబ్ధిదారులు తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీ రహిత రుణాలు అందడంతో ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతోందని మహిళలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్,సంబంధిత శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు,సర్పంచులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల బలోపేతంలో సర్పంచుల పాత్ర కీలకం



(మొదటి పేజీ తరువాయి...)
ఆధ్వర్యంలో మండలం లోని అన్ని గ్రామాల సర్పంచ్ లకు బుధవారం వర్క్‌షాప్ నిర్వహించడం జరిగినది. ముందుగా ఈ కార్యక్రమాన్ని సర్పంచులు , అధికారులు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఆ తర్వాత కేజీబీవీ పాఠశాలలో 10 వ తరగతి, ఇంటర్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య , సర్పంచులు తో పుష్పగుచ్ఛం అందించి వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ విద్యా వారోత్సవాలకు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన వర్క్ షాప్ లో పాఠశాలల భాలోపేతంలో సర్పంచ్ ల సమాజ భాగస్వామ్యం గురించి వివరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య మాట్లాడుతూ.. ప్రతి పేదవాడికి నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా వారోత్సవాలను నిర్వహించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యా ప్రమాణాల పెరుగుదల, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించడం పై ప్రత్యేక దృష్టి సారించాలని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య ఆయా గ్రామాల సర్పంచులను కోరారు. ఈ విద్య వారోత్సవాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు కు అందే సదుపాయాల గురించి ఆయా గ్రామాలలో పాఠశాల ఉపాధ్యాయులను కలుపుకొని సర్పంచులు విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసే విధంగా కృషి చేయాలని కోరారు. దీనికి గ్రామాలలో సర్పంచుల బాధ్యత కీలకంగా ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధిలో గ్రామ ప్రజల పాత్ర కూడా కీలకంగా ఉండేలా వారికి తెలియజేయాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు గురించి సమిష్టిగా పనిచేయడం మన అందరి బాధ్యత అని అన్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి సర్పంచులు ఆయా గ్రామాలలో ప్రత్యేకంగా కృషి చేయాలని కోరారు. కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక ఫలితాలు బోనకల్ మండలంలో సాధించిందని అన్నారు. కాబట్టి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివే విధంగా సర్పంచులు వారికి అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్ లు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కేజీబీసీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఇస్లావత్ సక్కుబాయి, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపధ్యాయులు , సీఆర్పీలు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యం సత్వరమే కొనుగోలు చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)
జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి లతో కలిసి కొనుగోలు ప్రక్రియ,కేంద్రాల్లో రైతులకు అందిస్తోన్న మౌళిక వసతులను కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. టోకెన్ విధానం అమలులో ఉందా అనే అంశాన్ని పర్యవేక్షిస్తూ, నియమ నిబంధనలు పక్కాగా పాటించాలని, టోకెన్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేస్తున్నారా, గోనె సంచులు సరిపడా అందుబాటులో ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, వారు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటి కప్పుడు రికార్డ్ చేసి కొనుగోలు చేయాలని అన్నారు.మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు.రైతుల ధాన్యాన్ని సమయానికి తూకం వేసి సంబంధిత మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులను ఎక్కువ సేపు వేచి ఉండే పరిస్థితులు రాకుండా కాంటాలు వేగంగా పూర్తి చేయాలని తెలిపారు.కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్,తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్,టార్పాలిన్, గన్ని సంచులు మొదలైన మౌళిక వసతుల ఏర్పాటు పకడ్బందీగా ఉండాలని అన్నారు. త్రాగు నీరు, వేసవి కాలం దృష్టా ఓఆర్ఎస్ ప్యాకెట్ లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా పటిష్ట రవాణా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో వెంట జిల్లా పౌరసరఫరాల సంస్థ ఇచ్చార్జ్ మేనేజర్ సునీల్ రెడ్డి, డిఆర్డీవో శ్రీరాం, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, కూసుమంచి తహసీల్దారు సైదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వైకల్ కాన్సర్ నుండి రక్షణ పొందాలి

- జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ చింతల రమణ
- హెచ్. పి. వి. టీకా కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా అధికారి రమణ



**బోనకల్, మే 13 (ప్రజా జ్యోతి):** సర్వైకల్ క్యాన్సర్ నుండి ప్రతి ఒక్కరు రక్షణ పొందాలని జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ చింతల రమణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించిన టీకా కార్యక్రమంను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గర్భిణీలు, బాలింతలకు టీకా ప్రాధాన్యతను వివరిస్తూ 12 రకాల ప్రాణాంతక వ్యాధులనుండి రక్షణకు 11 రకాల టీకాలు వేస్తున్నామని, గర్భిణీలు, చిన్నారులకే కాకుండా 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల బాలికలకు సర్వైకల్ కాన్సర్ నివారణకు హెచ్. పి. వి టీకా వేస్తున్నామని కావున మండల ప్రజలు తమ పిల్లలకు విధిగా టీకా వేంచి సర్వైకల్ కాన్సర్ నుండి రక్షణ పొందాలని ఆయన తెలియజేశారు. ఈ అవకాశాన్ని సధ్వినియోగం చేసుకోవాలని మీ ప్రాంతంలోని ఆశా, అంగన్వాడీ, ఎ. ఎన్. ఎమ్ ని సంప్రదించాలని లేదా నేరుగా తల్లిదండ్రులను తీసుకోనివచ్చి బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నందు టీకా వేంచుకోవాలని సూచించారు. అనంతరం టీకా నిల్వల కేంద్రాన్ని, రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కావ్య, నర్సింగ్ ఆఫీసర్ అనూష, ఫార్మసిస్ట్ రథాలత, ఏఎన్ఎం సరస్వతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం

- వ్యవసాయ కార్యదర్శి సంఘం సత్తుపల్లి అధ్యక్షులు తన్నీరు



**కల్లూరు మే 13 : ప్రజా జ్యోతి** 2004వ సంవత్సరంలో పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ దాని స్థానంలో వి బి జి రాంజీ బిల్లు లేకుండా ఉపాధిహామీ పథకాన్ని పాత పద్ధతి లోనే కొనసాగించాలని ఈనెల 15వ తేదీన గ్రామీణ బంధు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నాలు చేయాలని అదేవిధంగా ఈనెల 20వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని దీనికి కూలీలు అందరూ భారీగా తరలి రావాలని తన్నీరు కృష్ణార్జున రావు ఈరోజు పాయపూర్ లో ఉపాధి కూలీలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూలై 1 నుంచి ఉపాధి హామీ పథకంలో కొత్త విధానాన్ని అమలు చేయబోతుందని దీనివల్ల ఉపాధి కూలీలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని అన్నారు. ఈరోజు ఉపాధి హామీ పనుల ప్రదేశాలను సందర్శించి కూలీలతో మాట్లాడుతూ రెండు పూటలా ఫోటోలు తీసే విధానం వలన కూలీలకు ఇబ్బందిగా మారిందని అన్నారు. ఫోటోలు ఫోనులో తీసుకొని పక్షంలో కూలీలకు హాజరు పడటం లేదని, దీనివల్ల చేసిన పనికి వేతనం రాక కూలీలు నష్టపోతున్నారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ పథకాన్ని నీరు కార్చే విధంగా ప్రయత్నిస్తుందని ఉపాధి పథకాన్ని రద్దు చేసే ఆలోచనలో ఉన్నదని దీనిని మనం కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంది. ఇప్పటికే మేట్ల వ్యవస్థను రద్దు చేశారని పని దినాలను పెంచామని చెబుతూ రోజు కూలి 300 రూపాయల నుంచి 260 రూపాయలకు తగ్గించటం దుర్మార్గమైన చర్య అని అన్నారు. పాత పద్ధతిలోనే ఉపాధి పథకాన్ని అమలు చేయాలని 200 పని దినాలు కల్పించి, రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలని పని ప్రదేశాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని, పని ప్రదేశంలో కూలీలకు ప్రమాదం జరిగితే ప్రభుత్వమే వారికి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని, ఆయన డిమాండ్ చేశారు .కేంద్ర ఇప్పుడు తీసుకువచ్చిన విబిజి రాంజీ బిల్లు వల్ల కార్మికులు హక్కులను కోల్పోతారని ఉపాధి భద్రత లేకుండా అవుతుందని, కావున ఈనెల 15వ తేదీ గ్రామపంచాయతీలు ముందు ధర్నాలు నిర్వహించాలని, అదేవిధంగా ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు కూలీలందరూ పెద్ద ఎత్తున కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఖాజాబీ, రాంబాబు, ఉపాధి కూలీలు నాగమణి ,సరోజినీ, కోదండయ్య వెంకన్న, కస్తూరి, సత్యనారాయణ, రమాదేవి, శ్రీను ,తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వాదించిన అంబటి



**చింతకాని మే 13 ప్రజాజ్యోతి ప్రతినిధి :** నాగులవంచ గ్రామానికి చెందిన మల్లెల శ్రీను (లేటు )తిరుపమ్మ / లింగమ్మల కుమారుడు వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలిశ్యం బసవయ్య, గ్రామ పెద్దలు శిలివేరు సైదులు, ఎన్ఎస్పి క్వార్టర్స్ కాంగ్రెస్ పార్టీ నాలుగో వార్డ్ మెంబర్ శెట్టిపోగు నరేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మల్లెల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.నూతన దాంపత్య జీవితంలోకి అడుగుపెట్టిన వధూవరులను ఆశీర్వదించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## అంబేద్కర్ నగర్ వాసుల దాహార్తి తీర్చిన సర్పంచ్ పోట్రు

- పంచాయతీ నిధులతో నూతన బోరు
- యర్రబోయినపల్లిలో కాలనీవాసుల హర్షం



**కల్లూరు, మే 13 ప్రజా జ్యోతి :** కల్లూరు మండలం యర్రబోయినపల్లి గ్రామంలోని అంబేద్కర్ నగర్ కాలనీ వాసులకు ఏళ్లనాటి తాగునీటి కష్టాలు తీరనున్నాయి. మిషన్ భగీరథ నీరు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న కాలనీ ప్రజల కోసం సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు ప్రత్యేక చొరవ చూపారు. పంచాయతీ నిధులతో కాలనీలో నూతన బోరు వేయించే పనులను ప్రారంభించారు. దీంతో కాలనీవాసుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించడంతో సర్పంచ్ శ్రీనివాసరావుకు కాలనీ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జరుగుతున్న బోరు పనులను సత్తుపల్లి నియోజకవర్గ బి ఆర్ ఎస్ యువ నాయకులు, పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పోట్రు ప్రవీణ్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పనులు వేగవంతంగా పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు నీటిని అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారులకు ప్రత్యేక బైబిలు తరగతులు




**సత్తుపల్లి మే13(ప్రజా జ్యోతి )** చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా (సి.ఎస్.ఐ)డోర్నకల్ అధ్యక్ష మండలం ఆధ్వర్యంలో పాస్ట్రేట్ చైర్మన్ రెవ డి.జాషువా పర్యవేక్షణలో కిష్టారం అంబేద్కర్ నగర్ కాలనీలోని అహరోన్ ది హై ప్రెస్టీలీ చర్చిలో చిన్నారులకు మూడు రోజుల పాటు బైబిల్ పై ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ఈ తరగతులలో భాగంగా బైబిల్ వాక్య పఠనంపై అవగాహన,చిన్నారులకు ఆటల పోటీలు, క్విజ్ కార్యక్రమాలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్ట్రేట్ సెక్రెటరీ పాలకుర్తి. మణిబాబు, పాస్ట్రేట్ ట్రెజరర్ పాలకుర్తి. రాజు, స్త్రీల మైత్రి సెక్రెటరీ జంగం సరోజిని, ట్రెజరర్ వాడపల్లి.అరుణ, వాడపల్లి.నాగమణి, సండే స్కూల్ టీచర్ మంజు, కాంతమ్మ, కొక్కెరగడ్డ నగేష్, పాలకుర్తి సౌదామణి,బాబురావు, నాగరత్నం,మన్మధరావు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ముష్టికుంట యువకుడికి అరుదైన గౌరవం

- ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు కొమ్ము రవి కి ఆహ్వానం
- అభినందించిన గ్రామస్తులు



**బోనకల్, మే 13(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన కొమ్ము రవికి 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల నుంచి ప్రత్యేక ఆహ్వానం అందింది. దీనితో ముష్టికుంట్ల యువకుడికి అరుదైన గౌరవం దక్కింది. తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి అభివృద్ధి లక్ష్యంగా శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జూన్ 6, 7 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమహేంద్రవరం నగరంలో గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ వేదికగా ఈ మహాసభలు జరగనున్నాయి.దేశ విదేశాల నుంచి ప్రముఖ కవులు, రచయితలు, సాహితీవేత్తలు పాల్గొననున్న ఈ ప్రతిష్టాత్మక సభలకు బోనకల్ మండలానికి చెందిన రవి కి ఆహ్వానం రావడం విశేషంగా మారింది. ఈ సందర్భంగా పలువురు సాహిత్యాభిమానులు, విద్యావేత్తలు, గ్రామస్తులు కొమ్ము రవిని అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన బిఆర్ఎస్ నాయకులు



**చింతకాని మే13 ప్రజాజ్యోతి ప్రతినిధి :** నాగులవంచ గ్రామానికి చెందిన మల్లెల శ్రీను(లేటు) తిరుపతమ్మ/లింగమ్మ దంపతు ల కుమారుడు మల్లెల గిరి వధువు అక్షిత నూతన దం పతులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్ల గా ఉండాలని ఆశీర్వాదించారు నాగులవంచ గ్రామంనికి చెందిన బిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి లచ్చయ్య, వంకాయలపాటి సత్యనారాయణ, అంబటి సత్యం, అంబటి సైదేశ్వరావు,తోటకూరి చిన్న తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమం

- కల్లూరు బస్టాండ్‌లో ఉచిత మజ్జిగ పంపిణీ చేసిన రోజ్ వేణు సావిత్రి దంపతులు



**కల్లూరు, మే 13: ప్రజా జ్యోతి** వేసవి తీవ్రత మధ్య ప్రయాణికులకు ఉపశమనం కలిగించేలా ఆదర్శ దంపతులు జానపాటి రోజ్ వేణు సావిత్రి తమ వివాహ వార్షికోత్సవాన్ని సేవా కార్యక్రమంతో గుర్తుంచుకునేలా జరుపుకున్నారు. వారి కుమార్తెలు దీప్తి, సుష్మ సౌజన్యంతో బుధవారం కల్లూరు బస్టాండ్ లో ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బందికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు.వేసవి వేడిలో వడ దెబ్బ నుండి రక్షణ కలిగించే ఈ కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా టీం సత్తుపల్లి సభ్యులు, ప్రయాణికులు, కల్లూరు ప్రజలు దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలతో వేడుకలు జరుపుకోవడం అభినందనీయమని పేర్కొంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఉచిత మజ్జిగ పంపిణీ చేసిన జానపాటి రోజ్ వేణు, సావిత్రి దంపతులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది యంగల వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ సురేష్, షేక్ సలీం, పోతురాజు రాము, జానపాటి దీప్తి సుష్మ శృతి కీర్తి జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15న జాబ్ మేళా నిర్వహణ

- జిల్లా ఉపాధి అధికారి ఎన్.మాధవి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం పోర్ట హోమ్ హెల్త్ కేర్ లో ఉద్యోగాలు కల్పించుటకు మే 15న శుక్రవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం హవేలీ రెస్టారెంట్ కు ఎదురుగా ఉన్న టీటీడీసీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కేర్ టేకర్ (మేల్,ఫీమేల్) (50) ఉద్యోగాలకు 8వ తరగతి నుండి ఇంటర్ వరకు అర్హత గలవారు,20 నుండి 35 సంవత్సరాల లోపు వయస్సు గల వారు అర్హులని ఎంపికైన వారికి వేతనం 16 వేల 500 నుండి 22 వేల వరకు ఉంటుందని తెలిపారు.మొత్తం 50 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు హైదరాబాద్ లో ఉన్నాయని, ఆసక్తి అర్హత నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్, ఆధార్, పాన్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ కాపీలతో, మూడు ఫోటోలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు హెచ్ ఆర్ సెల్ నెంబర్ 9494730461, 7995553684నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు


**చింతకాని మే13ప్రజాజ్యోతి** :మండలంలోని పాతర్లపాడు గ్రామంలోని గరికపాటి ప్రసాద్– సుజాత దంపతులు కుమార్తె శ్రావణి కళ్యాణి–వీరబాబు వివాహం అంగరంవైభవంగా పాతర్లపాడు పాతూరు ఆర్ సి యం చర్చి లోని నాగులవంచ విచారణ రాఫెల్ ఫాదర్ గారు పరిశుద్ధ వివాహం ఘనంగా జరిపించారు. ఈ వివాహానికి గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు నూతన దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో,సకల శుభాలతో తులతూగాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.



# ఖమ్మం గడ్డపై జనసముద్రమైన తుమ్మల 40 ఏళ్ల రాజకీయ ప్రస్థాన కృతజ్ఞత సమ్మేళనం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
ఖమ్మం నగరంలోని చారిత్రాత్మక ఎస్సార్ అండ్ బిజీ ఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల మైదానం బుధవారం నీలవర్ణమై (లేదా జనసంద్రమై) మారింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ ధ్రువతార,రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజకీయాల్లోకి ప్రవేశించి 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన "రాజకీయ ప్రస్ థాన కృతజ్ఞత సమ్మేళనం" అశేష జనవాహిని మధ్య అత్యంత వైభవంగా జరిగింది.ఉమ్మడి జిల్లాలోని ప్రతి పల్లె నుం డి తుమ్మల అభిమానులు,కార్యకర్తలు, నాయకులు వేలాదిగా తరలివచ్చారు. మైదానం కిక్కిరిసిపోవడంతో ఖమ్మం రహదారులన్నీ జనమయమయ్యాయి. ముఖ్య అతిథులు: ఈ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి పలువురు మం త్రులు,ఎంపీలు,ఎమ్మెల్యేలు,వివిధ జిల్లాల రాజకీయ ప్రముఖులు హాజరై తుమ్మల కి శుభాకాంక్షలు తెలియజేశారు.అభివృ ద్ధి ప్రదర్శన: గత 40 ఏళ్లలో తుమ్మల హయాంలో జరిగిన సీతారామ ప్రాజె క్ట్, భక్త రామదాసు ప్రాజెక్ట్, ఖ మ్మం నగర సుందరీకరణ వంటి అభివృద్ధి పనులను వివరిస్తూ ఏర్పాటు చేసిన ప్ర దర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచా యి.తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ






కృతజ్ఞతా భా వం నాడు ఎన్టీఆర్ పిలుపుతో సామా న్య కార్యకర్తగా ప్రస్థానం మొదలుపెట్టిన నాకు, ఈ స్థాయిని కల్పించిన ఖమ్మం జిల్లా ప్రజలకు నేను జీవితాం తం రుణపడి ఉంటాను" అని భావోద్వేగంతో ప్రసంగించారు.అభివృద్దే ధ్యే యం: పదవులు ఉన్నా లేకున్నా జిల్లా ప్రయోజనాలే పరమావధిగా పనిచేశానని, సాగునీరు,రహదారుల నిర్మాణమే తన శ్వాస అని పేర్కొన్నారు.భవిష్యత్ కార్యాచరణ మిగిలి ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి, ఉమ్మడి ఖమ్మం జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడమే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు.సభకు హాజరైన వక్తలు మాట్లాడుతూ తుమ్మల కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదని,ఆయన ఒక 'నిర్మాణ రూపశిల్పి' అని కొనియాడారు .పార్టీలకు అతీతంగా అందరినీ క లుపుకుపోయే ఆయన తత్వం జిల్లా రా జకీయాల్లో ఆదర్శనీయమని ప్రశంసించారు.ఈ కార్యక్రమం కేవలం ఒక రాజకీయ సభగా కాకుండా,తుమ్మల పట్ల ప్రజలకున్న అభిమానానికి నిదర్శనంగా నిలిచింది.సభానంతరం ఏర్పా టు చేసిన భారీ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. భారీ కేక్ కట్ చేసి అభిమానులు సంబరాలు జరుపుకున్నారు

## విద్యుత్ శాఖ లో తాత్కాలిక సిబ్బందిగా 10 మంది ఎంపిక

- అత్యవసర సమయంలో విద్యుత్ సేవలు అందించడం కోసమే ఈ సిబ్బంది
- మధిర డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు



**బోనకల్, మే 13(ప్రజా జ్యోతి):**బోనకల్ విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కార్యాలయం పరిధిలోని బోనకల్,చింతకాని మండలాలకు అత్యవసర విద్యుత్ సేవలు అందించడం కొరకు బుధవారం నాడు 10 మందిని మధిర డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోనకల్, చింతకాని మండలాలలో ఎటువంటి అత్యవసర సమయంలోనైనా విద్యుత్ శాఖ వారితో కలిసి ఈ పదిమంది విధులు నిర్వహిస్తారని మెరుగైన విద్యుత్ సేవలు అందించడం కొరకు ఏర్పాటు చేశామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ సబ్ డివిజన్ ఇంజనీర్ వై.వి ఆనంద్ కుమార్ ,బోనకల్, చింతకాని విద్యుత్ శాఖ ఏఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# బండి సంజయ్ కుమారుని పై కఠిన చర్యలు తీసుకోవాలి

- బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
బుధవారం బీఆర్ ఎస్ మహిళా నేతలు తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్ ని కలిసి కీలక వినతిపత్రాన్ని అందజేశారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భగీరథ్ కు సంబంధించిన వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపి, అతడిని వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు.చట్టం ముందు అందరూ సమానమేనని,



అధికార పార్టీ అండతో తప్పు చేసిన తప్పించుకోకూడదని పేర్కొన్నారు.మహిళల భద్రత సామాజిక బాధ్యతను దృష్టిలో ఉంచుకుని ఈ ఫిర్యాదు చేసినట్లు బీఆర్ ఎస్ నేతలు స్పష్టం చేశారు.